

ఆంధ్రజ్యోతి
మహబూబాబాద్
బుధవారం 2 అక్టోబరు 2024 | 5



ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు సేకరించాలి

- ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి
- రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్, అక్టోబరు1 (ఆంధ్రజ్యోతి) : ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం కుటుంబ వివరాలను పక్కాగా సేకరించాలని రెవెన్యూ, గృహ, సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఈనెల 3 నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఒక మునిసిపల్, ఒక గ్రామంలో ఇంటింటికి తిరిగి కుటుంబ వివరాలు సేకరించాలని.. దీనికి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకుని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈనెల 8 వరకు పూర్తి చేయాలని, 9న స్క్రూటినీ ఉంటుందని, 10న పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా మిగతా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు ఏఏ జిల్లాల్లో ఎన్ని ఉన్నాయి.. ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నిడబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీకి సిదంధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి త్వరలో పంపిణీచేసేందుకు సిద్ధంచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ.500 అదనం అందజేయనుందని తెలిపారు. సన్నవడ్లలో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, డేవిడ్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు,మునిసిపల్ కమిషనర్లు శాంతకుమార్, వెంకటేశ్వర్లు, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.


మంత్రితో వీసీలో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



ఒక్కేసి పువ్వేసి చందమామ..

నేటి నుంచి పూల జాతర షురూ

- ఎంగిలిపూల బతుకమ్మతో తొమ్మిది రోజుల వేడుక ప్రారంభం
- ఆడపడుచుల సందడితో పరవశించనున్న పల్లె, పట్టణాలు
- పూల కొనుగోళ్లతో మానుకోట పట్టణంలో రద్దీ


మానుకోట నెహ్రూసెంటర్‌లో పలు రకాల పూలు విక్రయిస్తున్న చిరు వ్యాపారులు



మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు1 : ఊళ్లు పూలతోటలుగా కానున్నాయి.. పట్టణాలు, పల్లెలు బతుకమ్మ పాటలతో పరవశించి పోనున్నాయి. ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ పసుపుముద్దలో గౌరమ్మను కొలువుంచి.. ఎంగిలిపూల బతుకమ్మతో తొమ్మిదిరోజుల ఆధ్యాత్మిక సౌరభం బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ వేడుకలు నేటి నుంచి షురూ అయి 10వ తేదీ (సద్దుల బతుకమ్మ)వరకు వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. తెలుగింటి మహిళామనులందరూ ఉత్సాహంగా పూలజాతరను నిర్వహించుకోనుండటంతో సందడి నెలకొంది. ఈనెల 2వ తేదీ నుంచి స్కూళ్లకు సెలవులు ఇవ్వడంతో సోమ, మంగళవారాల్లో పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించి, పండుగ ప్రాధాన్యతను వివరించారు.

ప్రకృతితో మమేకమై..

ప్రకృతితో మమేకమై ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలనేదే బతుకమ్మ ప్రధాన ఉద్దేశం. ఏటా ఈ పండుగ సమీపించే సమయానికి ప్రకృతి అంతా పూలవనంగా మారిపోతుంది. ప్రకృతిలో సేకరించిన పూలను ప్రకృతికే సమర్పించుకోవాలనే బతుకమ్మలను నీటిలో నిమజ్జనం పేరిట విడిచిపెడతారు. నిత్యనూతనమై తెలంగాణ వాకిట్లో సిరులొలికించే ప్రకృతి పండుగ బతుకమ్మను మహిళలు భక్తి పారవశ్యంతో జరుపుకోవడం ఆనవాయితీ. వర్షకాలపు చివర్లో, శీతాకాలపు తొలిరోజుల్లో వచ్చే ఈ పండుగ వేళ వర్షాలతో జలాశయాలు కళకళలాడుతుంటాయి. రకరకాల పువ్వులు, రంగురంగులతో ఆరుబయళ్లలో వికసించి ప్రకృతికే కనువిందు చేస్తుంటాయి. గూనుగుపూలు, తంగేడుపూలు ఎక్కడ చూసినా విరబూసే ఉంటాయి. బంతి, చేమంతి, నందివర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సీజన్. సీతాఫలాలు (శీతాపల్క పండ్లు) కూడా ఈ సమయంలోనే ఒక ప్రత్యేక ఆకర్షణ.

పెత్రమాసతో ప్రారంభమై..

ఆశ్వీయుజ మాసం పెత్రమాస (మహాలయ అమావాస్య, పితృ అమావాస్య)తో బతుకమ్మ వేడుకలు ఆరంభమవుతాయి. అష్టమి వరకు కొనసాగే ఈ పండుగలో కేవలం ఆచారమే కాదు.. శాస్త్రీయత దాగి ఉంది. కొత్తబట్టలు ధరించి ఇత్తడి తాంబూలంలో గుమ్మడి ఆకులు పరిచి వాటిమీద తంగేడు పూలు పేరుస్తారు. కాస్తఎత్తులో పూలను పేర్చిన తర్వాత గునక, బంతి, చామంతి, అడవి చామంతి, ముత్యాలపువ్వు, రుద్రాక్ష, నీల గోరింట, పట్టుకుచ్చులు, కట్ల, బీర ఇలా బతుకమ్మలను పేర్చడంలో రకరకాల పూలను వినియోగిస్తారు.


మహబూబాబాద్ గౌతమి జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ తక్కెళ్లపల్లి సంధ్యారాణి రవీందర్‌రావు

విశిష్టత ఇలా...

తొమ్మిదిరోజులు జరుపుకునే బతుకమ్మ పండుగలో ఎన్నో విశిష్టతలు దాగి ఉన్నాయి. ఆడపడుచులు తమ మనోభావాలను పాటల ద్వారా వెల్లడిస్తారు. సంతోషాన్ని అడుగులు, చప్పట్ల ద్వారా ప్రదర్శిస్తూ పరవశత్వం చెందుతారు. స్త్రీల సౌందర్య ఆరాధనం, అలంకార నైపుణ్యం, కళాత్మక దృష్టి, బతుకమ్మను పేర్చడంలో ఉట్టిపడుతుంది. పండుగలో తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మలు పేర్చడం ద్వారా తల్లి పక్కనే పిల్ల ఉండాలనే స్త్రీ మాతృ హృదయం ఎలాంటిదో అవగతమవుతుంది. త్రికోణం స్త్రీకి సంకేతం. త్రికోణం (పిరమిడ్ ఆకారం)లోని పసుపు ముద్ద సంతాన, సౌభాగ్య ప్రదాయిని అయిన గౌరీదేవికి చిహ్నామని పూర్వీకులు ఆడపడుచులకు అర్థమయ్యే రీతిలో చెబుతుంటారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ సాయంత్రం ఇంటి ముందు కానీ, వీధిలో కానీ, దేవాలయంలో, చెరువు, వాగుల్లో ఇలా ప్రతీచోటా ఆడపడుచులంతా చేరి బతుకమ్మలను మధ్యలో ఉంచి పాటలు పాడతారు. ఒకరు పాడుతుంటే మిగతా వారు వంతపాడుతుట్టారు.

దసరాకు ప్రత్యేక బస్సులు

శివప్రసాద్, ఆర్టీసీ డీఎం

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 1 : సద్దుల బతుకమ్మ, విజయదశమి పండగలను పురస్కరించుకుని ఈనెల 2వ తేదీ నుంచి 18 వరకు మహబూబాబాద్ నుంచి ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు మానుకోట ఆర్టీసీ డీఎం ఎం.శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ నుంచి హైదరాబాద్‌కు ప్రతీరోజు ఏడు ప్రత్యేక బస్సులు, హన్మకొండకు మూడు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికుల అవసరాల దృష్ట్యా బస్సుల సంఖ్యను కూడా పెంచుతామని, ప్రయాణికులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం చేస్తూ గమ్యస్థానాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.


మానుకోటలో ఏర్పాట్లు ఇలా..

బతుకమ్మ వేడుకలు బుధవారం నుంచి అరంభం కానుండటంతో జిల్లాలోని అన్నిగ్రామాల చెరువులు, దేవాలయాల వద్ద అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మానుకోట పట్టణంలో శ్రీరామాలయం, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, శ్రీవేణుగోపాల స్వామి దేవాలయం, శ్రీభక్త మార్కండేయ ఆలయం, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వేడుకలు నిర్వహిస్తారు. అందుకు మునిసిపల్ అధికారులు సర్వం సిద్ధం చేశారు. అలాగే డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపల్ కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేశారు.

భారీగా పూలు కోనుగోళ్లు..

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో మంగళవారం రాత్రి బతుకమ్మను పేర్చేందుకు ఉపయోగించే పూలను మహిళలు భారీగా కొనుగోలు చేశారు. బంతిపూలు కిలో రూ.120, గునుగు పూలు ఐదుకట్టలు రూ.100, తంగెడు పూలునాలుగు కట్టలు రూ.100, టెకుపూలు ఎనిమిది కట్టలు రూ.100, చామంతి పదిపూలకు రూ.20, గులాబీ చెటాకు రూ.50 చొప్పున విక్రయించారు.











నేటి నుంచి స్కూళ్లకు
దసరా సెలవులు

పేరెంట్స్ సమావేశాలు నిర్వహించిన హెచ్‌ఎంలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 1 : ప్రభుత్వం పాఠశాలలకు ఈనెల 2వ తేదీ నుంచి 14 వరకు దసరా సెలవులు ప్రకటించింది. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగియనున్న బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు ఆనందోత్సవాల నడుమ తొమ్మిది రోజుల పాటు జరుపుకోనున్నారు. అనంతరం దసరా పర్వదినాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో సెలవుల్లో విద్యార్థులు చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. చెరువులు, కుంటలు నీటితో నిండు కుండలా ఉన్నాయని వాటి వద్దకు సరదాలకు ఈతకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. దసరా సెలవుల అనంతరం 15న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

- అబార్షన్లు చేస్తే చర్యలు తప్పవు
- జిల్లా వైద్యాధికారి మురళీధర్


తొర్రూరు, అక్టోబరు 1 : ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం అందిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల అమలులో సిబ్బంది జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా వైద్యాధికారి మురళీధర్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో జరిగిన అబార్షన్‌లపై సమీక్షించి క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది మొదటి కాన్పులో ఆడపిల్లలు ఉండి రెండోసారి గర్భం దాల్చిన వారిపై గట్టినిఘా ఉంచాలన్నారు. పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో అబార్షన్లు చేస్తున్నట్లు సమాచారం ఉందని, వైద్యులు, సిబ్బంది ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. స్త్రీ సంబంధిత వైద్యులు అబార్షన్లు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జ్వలిత, మానస, ప్రసాద్, రవీందర్‌రావు, వనాకర్‌రెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

- నిర్లక్ష్యం వహిస్తే మెమోలు, నోటీసులుండవు.. సస్పెన్షనే
- ప్రతీనెల ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు?
- సమస్యలపై ఏకరువు పెట్టిన కౌన్సిలర్లు
- మునిసిపల్ కౌన్సిల్‌లో వాడీవేడిగా చర్చ


మహబూబాబాద్ మునిసిపల్ పాలకమండలి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 1 : మునిసిపాలిటీ అధికారుల తీరుపై ఎమ్మెల్యేభూక్య మురళీనాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మెమోలు, నోటీసులుండవని, సస్పెన్షన్‌లు తప్పవని హెచ్చరించారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను సమావేశదృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారుల తీరుపై మండిపడ్డారు. ప్రతీనెల జనరల్ బాడీ సమావేశాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని, నెలనెలా జరిగితే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమవుతాయన్నారు. మూడు నెలలకొకసారి సమావేశమైతే ఎలా? అని అధికారులను ప్రశ్నించారు. వినాయక చవితి నిమజ్జన కార్యక్రమానికి కౌన్సిలర్లను ఆహ్వానించలేదంటే అధికారుల తీరు ఏవిధంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఎఫ్టీఎల్‌లో నిర్మాణాలు ఉన్నాయని,76 మందికి నోటీసులు ఇచ్చారు.. ఇస్తే అందరికి ఇవ్వాలి కదా! వారికే ఎందుకిచ్చారు.. ఎవరు ఇవ్వమన్నారు.. అని అడిగారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు గుర్తిస్తే తాము నోటీసులను ఇచ్చామని కమిషనర్ రవీందర్ సమాధానం చెప్పగా, ఎవరిని బదనాం చేయడానికి ఇచ్చారని, నిరుపేదల ఇళ్ల జోలికి ఎందుకు పోతున్నారని అన్నారు. ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లపథకంలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. దసరా కానుకగా స్మార్ట్‌కార్డులు అందించనున్నామని అందులో కుటుంబసభ్యుల హెల్త్ ప్రొఫైల్ కూడా ఉంటుందన్నారు. కాగా, ఈ మునిసిపల్ సమావేశ ఆరంభంలో ఎజెండాను ప్రవేశపెట్టి చైర్మన్ రాం మోహన్‌రెడ్డి మాట్లాడారు. గత రెండు సం వత్సరాలుగా పట్టణ ప్రగతి నిధులు రావ డంలేదని, జనరల్ ఫండ్ వేతనాలు, మెయింటెనెన్స్‌కు మాత్రమే సరిపోతున్నాయని చెప్పారు. పట్టణాభివృద్ధికి ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు.


మునిసిపల్ సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు


కౌన్సిల్‌లో గరం గరంగా చర్చ..

మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్‌లో వాడివేడిగా చర్చ కొనసాగింది. తొలుత సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ బి.అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ పేదల ఇళ్లకు నోటీసులిచ్చి కూల్చుతూ, అధికారులు ప్రజలను భయాభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత మాజీమంత్రి నూకల రాంచంద్రారెడ్డి విగ్రహం పేరిట సాలార్‌తండా గిరిజన రైతుల భూములను లాక్కుంటున్నారని చెప్పారు. సీపీఎం ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య మాట్లాడుతూ పత్తిపాక నుంచి నెహ్రూ సెంటర్ రోడ్డును ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వ అవసరాల కోసం ఒకవేళ అసైన్డ్ భూమి తీసుకోవాల్సి వస్తే ప్రభుత్వ ధర ప్రకారం బాధితుడికి మూడు రెట్లు ఎక్కువగా పరిహారం రూపంలో అందించాల్సి ఉంటుందన్నారు. విలీన గ్రామాల ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని కౌన్సిలర్లు బానోత్ హరిసింగ్, భూక్య శ్రీను పోడియం వద్ద ప్లకార్డులు ప్రదర్శించగా వారికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం మునిసిపల్ ఫ్లోర్‌లీడర్లు మద్దతుగా నిలిచారు. ప్రతీ ఇంటికి నెంబరు ఇవ్వాలని కోరారు. వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే జెన్నారెడ్డి జనార్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఘన్ శ్యాందాసు పేర్లను చిరస్థాయిలో నిలిచే విధంగా పురవీధులకు వారి పేర్లు పెట్టాలని కోరగా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, కౌన్సిలర్లు దండెబోయిన బుజ్జి వెంకన్న, మార్నేని శ్రీదేవి రఘు, నీరజ, భూక్య సునీత, నిమ్మల శ్రీను, పోతురాజు రాజు, సలీం పాల్గొన్నారు.





DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10
జివిఎస్‌ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
విశ్వాస్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీటౌన్ - మియాపూర్

హిందీ వర్షన్

MASS JATHARA



వరంగల్ · నిజామాబాద్ · ఆదిలాబాద్ · మహబూబ్‌నగర్ · మెదక్ · ఖమ్మం · కరీంనగర్ · నల్గొండ · రంగారెడ్డి · రాయచూర్

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ప్రిజమ్ మాల్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	PVR అట్రియమ్ - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి	PVR గలేరియా - పంజాగుట్ట	NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
జె.పి.సినిమాస్ - చందానగర్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	NOX జివిఎస్‌ఎమ్ - మదీనగూడ
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR పివిఆర్ - ఎర్రమంజిల్	NOX విశ్వాస్ సత్య - కవాడిగూడ
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR పివిఆర్ - ముసారాంబాగ్	NOX ప్రిస్టీమాల్ - గచ్చిబౌలి

ఎస్‌ఐ 70 - వరంగల్ | శ్రీదేవి 70 - కొత్తకోట | శ్రీనివాస 70 - నర్సాపూర్ | రుద్రీచ 70 - కారెపల్లి | మహేశ్వరి - నారాయణపేట
శ్రీనివాస 70 - కరీంనగర్ | భువనేశ్వర 70 - విజా | తిరుమల 70 - గజ్వేల్ | లక్ష్మీశ్రీనివాస - మహబూబాబాద్ | మరియు
రామకృష్ణ 70 - వనపర్తి | శ్రీనివాస 70 - ఆమనగల్ | రామకృష్ణ - ఎల్లారెడ్డిపేట | శివం 70 - సారపాక | మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	స్వప్న - కాటెదాన్ 2.00,9.00
వెంకటరమణ - కాచిగూడ (150- 100/- 50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మీ 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తారకరామ 70 - ఇసివిఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మీ క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00
శ్రీవిశ్వేశ్వర - ఖైరతాబాద్ (235/- 175/- 150/- 50/-) 2.45pm	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm
జివిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm
విశ్వాస్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30
అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm
సినిమాస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
సినిమాస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

BGM STUDIO RELEASE

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

రాము ఎ/సి - వనపర్తి | భువనేశ్వరి - బిజా | శ్రీదేవి 70 - కొత్తకోట | తిరుమల - గద్వాల్
శ్రీనివాస - నర్సాపూర్ | శ్రీరమణ - నాగర్‌కర్నూల్ | వెంకటరమణ - జడ్చర్ల | బృందావన్ - ఆర్మూర్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

వెంకటరాము - వరంగల్	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	పూర్ణిమ - రాయచూర్
PVR వేణుమాల్ - నిజామాబాద్	నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి	అమర్ ఎ/సి - గంగావతి
PVR సినిమాస్ - ఆర్మూర్	రాము 70ఎంఎం - వనపర్తి	కనకదుర్గ - గంగావతి

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739



జగన్‌మోహన్‌రావును సన్మానిస్తున్న టీజీవోలు

జగన్‌మోహన్‌రావుకు టీజీవోల సన్మానం

హనుమకొండ కలెక్టరేట్, అక్టోబర్ 1: రాష్ట్ర కోఆపరేటివ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్నమనేని జగన్‌మోహన్‌రావును హనుమకొండ, వరంగల్ జిల్లాల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్(టీజీవో) అసోసియేషన్స్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు వారు హనుమకొండ కలెక్టరేట్‌లోని సహకార శాఖ కార్యాలయంలో జగన్‌మోహన్‌రావును కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న ఈగ వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైనందుకు, భూపాలపల్లిలో పనిచేస్తున్న నాగ నారాయణ ఆర్గనైజేషన్ సెక్రెటరీగా ఎన్నికైన సందర్భంగా వారిని కూడా పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఫణికుమార్, నీరజ, కోలా రాజేష్ కుమార్, అన్వర్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, రాజేష్ కుమార్, మహేష్‌కుమార్, అస్నాల శ్రీనివాస్, రఘుపతిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రవిచంద్ర, అజారుద్దిన్ తదితరులు ఉన్నారు.

దసరా వేళ 850 ప్రత్యేక బస్సులు

బాలసముద్రం, అక్టోబరు 1: దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వరంగల్ రీజియన్ పరిధిలో 850 బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన ఆర్టీసీ ఆర్ఎం డి.విజయభాను మంగళవారం తెలిపారు. హనుమకొండ డిపో నుంచి 125, జనగామ 120, వరంగల్ డిపో-1, 125, వరంగల్ డిపో-2, 125, మహబూబాబాద్ 45, నర్సంపేట 119, పరకాల 93, తొర్రూరు 48, భూపాలపల్లి 48 మొత్తం 850 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన తెలిపారు. మహాలక్ష్మీ పథకంతో మహిళా ప్రయాణీకుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున రవాణాపరంగా ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా వరంగల్ రీజియన్‌లో ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. హనుమకొండ నుంచి ఉప్పల్, పరకాల, భూపాలపల్లి, కాళేశ్వరం, మహబూబాబాద్, తొర్రూరు, నర్సంపేట వరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.

నేనెవరో తెలుసా? నాగురించి తెలుసుకో!

సీఐ సతీష్‌తో నవీన్‌రాజ్ వాగ్వాదం.. మంత్రి సురేఖ పర్యటనలో ఘటన

వరంగల్ క్రైం, అక్టోబరు 1: నెనెవరో తెలుసా..? నువ్వెవరైతే నాకేంటి? నా గురించి తెలుసుకో..' అంటూ కొండా అనుచరుడు నవీన్‌రాజ్ చేసిన వార్నింగ్ ఇది. హనుమకొండ సీఐ సతీష్‌తో నవీన్‌రాజ్ అన్న మాటలకు అంతే ధీటుగా సీఐ సమాధానమిచ్చారు.



సీఐ, నవీన్‌రాజ్ మధ్య వాగ్వాద దృశ్యం

ఈ వాగ్వాదం మంత్రి కొండా సురేఖ పర్యటనలో చోటు చేసుకుంది. అక్కడే ఉన్న ఎస్సై.. ఇద్దరిని సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది. వివరాల్లోకి వెళితే..

వరంగల్‌లోని ఇస్లామియా జూనియర్ కళాశాలలో మంగళవారం ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి మంత్రి సురేఖ హాజరయ్యారు. ఈ క్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ నాయకుడు నవీన్‌రాజ్ వచ్చారు. ఈ కార్యక్రమానికి బందోబస్తు నిర్వహణకు హనుమకొండ సీఐ సతీష్ వెళ్లారు. మంత్రి సురేఖ సమీపంలో నవీన్‌రాజ్ ఉండగా బందోబస్తులో భాగంగా సీఐ సతీష్ ఆయనను పక్కకు జరిపాడు. నేనెవరో తెలుసా? నన్ను పక్కకు జరుపుతావా..? అని సీఐపై నవీన్‌రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో సీఐ సతీష్ నువ్వు ఎవరైతే నాకేంటి? పక్కకు తప్పుకో.. అంటూనే నేనెవరో నువ్వు తెలుసుకో..? అంటూ సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో ఒకరిని ఒకరు నెట్టుకునే స్థాయిలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పక్కనే ఉన్న ఎస్ఐ ఇద్దరికి సర్దిచెప్పడంతో సద్దుమణిగింది.

లాభాల బంతి

పూజలవేళ రైతన్నకు 'పండుగ' ● తక్కువ విస్తీర్ణంలో, స్వల్ప పెట్టుబడితో పూలసాగు
● వైవిధ్య వ్యవసాయంతో శభాష్ అనిపించుకునంటున్న పటేల్‌గూడెం రైతు





పటేల్‌గూడెంలో సాగు చేసిన బంతిపూల తోట

లింగాలఘణపురం, అక్టోబరు 1: ఏళ్లుగా మూసపద్ధతిలో చేస్తున్న వ్యవసాయం కంటే వినూత్న వ్యవసాయం ఎంతో లాభదాయకం.. ఎకరాల కొద్దీ పంటలను సాగు చేసి లక్షల్లో పెట్టుబడి పెట్టి చీడపీడలతో ఛిద్రమయ్యే రైతుల కంటే వైవిధ్యమైన సాగు విధానంతోనే రైతులకు లాభాల పంట పండుతోంది. సీజన్‌కు అనుగుణంగా పంటలను సాగు చేస్తూ లక్షల్లో లాభాలను పొందడంలో లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికి చెందిన పెండ్లి రమేశ్ అనే రైతు ఆదర్శంగా నిలుస్తూ వైవిధ్యమైన వ్యవసాయానికి కేరాఫ్‌గా నిలుస్తున్నాడు. అతితక్కువ విస్తీర్ణంలో పూలసాగు చేసి అత్యధికంగా లాభాల పంటను పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

పూల సాగు భళా..

లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికి చెందిన ఓ సాధారణ రైతు పెండ్లి రమేశ్ చదువుకోకపోయిఆ సాగులో భేష్ అనిపించుకుంటున్నాడు. కేవలం 15 గుంటల విస్తీర్ణంలో బంతిపూల సాగు మరో 20 గుంటల్లో లిల్లీపూల సాగు, ఎకరం విస్తీర్ణంలో మల్లెపూల సాగును చేస్తున్నాడు. రమేష్ అందరు రైతుల్లా కాకుండా విభిన్నమైన ఆలోచనా విధానంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ గణేష్ నవరాత్రో త్సవాలు, దేవీశరన్నవరాత్రోత్సవాలు, దీపావళి, కార్తీక మాసం, పెళ్లిళ్ల శుభముహూర్తాలను దృష్టి లో పెట్టుకొని ఏ సీజన్‌కు ఏరకమైన పూలకు మార్కెట్లో డిమాండ్ ఉంటుందో ముందే అంచనావేసి ఆ రకమైన పూల సాగుకు శ్రీకారం చుడు తుంటాడు. ప్రధానంగా పెళ్లిళ్ల సీజన్‌లో జనవరి నుంచి మే వరకు ఐదుమాసాల పాటు మల్లెపూలు, సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు గణేశ్ నవరాత్రోత్సవాలు, దేవీ శరన్నవరాత్రోత్సవాలు, దీపావళి నోములు, కార్తీక మాసోత్స వాల సీజన్‌లో బంతిసాగును చేస్తూ మార్కెట్‌లో అత్యధిక లాభాలను పొందుతూ



లిల్లీపూల తోట

ఆదర్శంగా నిలుస్తున్నాడు.

రోజుకు రూ.3వేల ఆదాయం

రమేశ్ సాగు చేసిన బంతిపూలు, లిల్లీపూల సాగుతో రెండు నెలలుగా రోజుకు రూ. 3వేల ఆదాయాన్ని పొందుతుండటం విశేషం. కేవలం 35గుంటల విస్తీర్ణంలోనే రెండు నెలలుగా రూ.1.80లక్షల ఆదాయాన్ని సాధించి శభాష్ అనిపించుకుంటున్నాడు. ప్రస్తుతం బంతిపూలపై రోజుకు రూ.1500, లిల్లీ పూల సాగుపై రూ.1500 లెక్కన ఆదాయం పొందుతూ అటు దినసరి కూలీలకు ఉపాధిని కల్పిస్తూ, ఇటు తాను కూడా స్వయం ఉపాధి పొందుతూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకే సవాల్‌గా నిలుస్తుండటం గమనార్హం.

పూలసాగు బాగుంది..

పెండ్లి రమేశ్, రైతు, పటేల్‌గూడెం



మొదట్లో అందరిలాగే వరి, పత్తి పంటలు వేశా. వాటిలో కష్టానికి తగిన ప్రతిఫలం లేదు. లాభాల సంగతి పక్కన పెడితే నష్టాలే ఎక్కువగా వచ్చిన సందర్భాలున్నాయి. దీంతో ప్రత్యేకంగా వ్యవసాయం చేయాలన్న ఆలోచన వచ్చింది. మొదట మల్లె తోట వేశా. లాభాలు బాగానే ఉంటున్నాయి. దీంతో పాటు బంతిపూల సాగు గురించి తెలుసుకుని వెంటనే 15 గుంటల్లో బంతి వేశా. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తున్నాయి. 50 నుంచి 60 రోజుల్లో పంట చేతికి వచ్చింది. ఇప్పటికే 5క్వింటాళ్ల బంతిపూలు కనిష్ఠంగా రూ.6వేల చొప్పున అమ్మి రూ.30వేలు సంపాదించా. మరో నాలుగు సార్లు బంతిపూలు కోతకు వస్తాయి. అదేవిధంగా లిల్లీపూల తోటలో రోజుకు 15కిలోల పూలను రూ.120 లెక్కన రూ.1800 దాకా మార్కెట్‌లో విక్రయిస్తున్నా. పూల సాగులో లాభదాయకంగా ఉండటంతో ఏటా పూలసాగుపై మొగ్గు చూపుతున్నా.

టామ్‌కామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగావకాశాలు

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 1: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్‌కామ్) ఆధ్వర్యంలో విదేశాల్లో ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్‌దేశాలతో పాటు, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, పోలాండ్, రుమేనియా తదితర దేశాల్లో వివిధ ఉద్యోగాల కోసం టామ్‌కామ్ మెయిల్‌కు బయోడేటాను పంపించాల్సిందిగా ఆయన కోరారు. పూర్తి వివరాల కోసం 9440051285/ 9440048500/ 9701040062/ 9440051452 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

5న జాబ్ మేళా

ములుగురోడ్‌లోని వరంగల్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో అక్టోబర్ 5న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సీహెచ్. ఉమారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఎల్, మద్రాసులో డిజిటల్ ప్రాసెస్ అసోసియేట్స్ 100 ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటర్ ఎంపీసీలో 75శాతం మార్కులతో పాసైన అభ్యర్థులు మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. అభ్యర్థులు శనివారం ములుగురోడ్‌లోని జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నిర్వహించే మేళాకు హాజరుకావాలని పేర్కొన్నారు.



భక్తుల దర్శనార్థం దేవాలయంలో ఉంచిన అయోధ్య రాముడి ధనుస్సు

నగరానికి చేరిన అయోధ్య రాముడి ధనస్సు

2025 నాటికి అయోధ్యలో ప్రతిష్ఠాపన

మట్టెవాడ, అక్టోబరు 1: అయోధ్యకు చెందిన అయోధ్య భాగ్యనగర సీతారామా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయోధ్య కోదండ రాముడి ధనస్సు మంగళవారం వరంగల్ బట్టల బజార్‌లోని శ్రీబాల నగర వేంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరింది. భక్తుల దర్శనం కోసం మంగళవారం దేవాలయంలో ధనస్సుని దర్శించుకున్నారు. 13 కిలోల వెండి, కిలో బంగారంతో రూపొందించిన ధనస్సును దేశవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో భక్తుల దర్శనం అనంతరం 2025 మార్చిలో ఆయోధ్య కోదండరామ ప్రతిష్ఠాపన సందర్భంగా ఈ ధనస్సును కోదండరాముడి చేతిలో ప్రతిష్ఠించనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎలపాటి రత్నకార్ రెడ్డి, ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు, అర్చకులు శ్రీధరచార్యులు పాల్గొన్నారు.

3న జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 1: జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3న హనుమకొండలోని డీఎస్ఏ బాక్సింగ్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికపోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోతరాజు రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్స్, సబ్ జూనియర్స్ బాలబాలికల విభాగాల్లో ఎంపిక పోటీలను నిర్వహిస్తామన్నారు. జూనియర్స్ విభాగంలో 1జనవరి 2008 నుంచి 31 డిసెంబర్ 2009 మధ్యలో జన్మించినవారు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనవచ్చని, అదే విధంగా సబ్ జూనియర్స్ విభాగంలో 1జనవరి 2010 నుంచి 31డిసెంబర్ 2011 మధ్యలో జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జూనియర్స్, సబ్ జూనియర్స్ బాలబాలిక ఈ నెల 5, 6తేదీల్లో హైదరాబాద్ సరూర్ నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు ఈ నెల 3న ఉదయం 7గంటలకు డీఎస్ఏ బాక్సింగ్‌హాల్లో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ 9959711609 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.



ఖమ్మం జట్టుపై ఘన విజయం సాధించిన కరీంనగర్ జట్టుతో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు

హోరాహోరీగా అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు

ఆదిలాబాద్‌పై నిజామాబాద్, ఖమ్మంపై కరీంనగర్ జట్లు ఘన విజయం

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 1: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ క్రీడా మైదానాల్లో కొన్నిరోజులుగా నిర్వహిస్తున్న అండర్-19 అంతర్ జిల్లాల బాలుర క్రికెట్‌లీగ్ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి.

మంగళవారం కోమటిపల్లిలోని ఫోర్త్ క్లబ్ క్రికెట్ మైదానంలో పూల్ బీలో ఆదిలాబాద్ - నిజామాబాద్ జట్ల మధ్య జరిగిన పోరులో నిజామబాద్ జిల్లా జట్టు ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆదిలాబాద్ జట్టు నిర్ణీత 50ఓవర్లకు 28.3ఓవర్లను ఎదుర్కొని 93 పరుగులకు ఆలౌట్ అయింది. తదుపరి 94పరుగుల లక్ష్యసాధనలో బారిలోకి దిగిన నిజామాబాద్ జట్టు.. 27. 5ఓవర్లను ఎదుర్కొని 9వికెట్ల నష్టానికి 94పరుగులు చేసి ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించింది. ఆదేవిధంగా పూల్ బీలోని మరో రెండు జట్లు కరీంనగర్, ఖమ్మం జట్ల మధ్య వరంగల్ నగర శివారులోని మొగిలిచర్ల క్రీడామైదానంలో పోటీలు నిర్వహించగా, కరీంనగర్ జట్టు ఖమ్మం జట్టుపై 6వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కరీంనగర్, ఖమ్మం జట్ల మధ్య జరిగిన పోటీల్లో ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఖమ్మం జట్టు నిర్ణీత 50ఓవర్లను కేవలం 25.4 ఓవర్లు ఎదుర్కొని 99పరు గులకు ఆలౌట్ కాగా, తదుపరి 100పరు గుల సాక్ష్య సాధనలో బారిలోకి దిగిన కరీంనగర్ జట్టు కేవలం 17.1ఓవర్లలో 102 పరుగులు సాధించి 6 వికెట్ల తేడాతో గమ్యాన్ని ముద్దాడి విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఖాజా, మాజీ కార్యదర్శి సభ్యులు తోట రాము, మట్టెడ కుమార్, బండారి ప్రభాకర్, రామకృష్ణ, పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారిగా వినయ్‌కృష్ణారెడ్డి

హనుమకొండ టౌన్, అక్టోబరు 1: ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారిగా హెచ్‌యం అండ్ ఎఫ్‌డబ్ల్యూ శాఖ జాయింట్ సెక్రెటరీ, ఐఏఎస్ టి.వినయ్‌కృష్ణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, జనగాం, మహబూబాబాద్, ములుగు జిల్లాలను సందర్శించి ఆయా జిల్లాల కలెక్టర్లను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం పథకాల అమలుపై చొరవ చూపాలని ఉత్తర్వుల్లో సూచించారు.

బీఆర్ఎస్ నాయకులు చెరువులను కబ్జా చేశారు

కాపాడుకునేందుకు కుట్రలు చేస్తున్నారు

అక్రమ నిర్మాణాలు చేసి హైడ్రాపై విమర్శలు

పేద, మధ్యతరగతి ప్రజలు అందోళన చెందొద్దు

ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



బాలసముద్రం / కాజీపేట, అక్టోబరు 1: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీలోని బడా నాయకులు చెరువులు, కుంటలను కబ్జా చేశారని, వాటిని కాపాడుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయిల్‌ఫెడ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు, వారి మద్దతుదారుల ఆక్రమణలకు అంతులేకుండా పోయిందని చెరువులు, కుంటలు, వాగులు, వంకల బఫర్‌జోన్‌లు, ఫుల్ ట్యాంక్ లెవల్‌ను ఆక్రమించి ఫామ్‌హౌస్‌లు, గెస్ట్ హౌస్‌లు, మాల్స్, రాజభవనాలను మించిన బిల్డింగులు కట్టుకున్నారని ఆరోపించారు. వారు చేసిన కబ్జాల వల్ల చిన్నపాటి వర్షానికే మునిగి హైదరాబాద్ మహా నగరంలో డ్రెయినేజీలు పొంగి పొర్లుతున్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రివర్గం అన్ని కోణాల్లో ఆలోచించి భవిష్యత్ తరాలకోసం మంచి నగరాన్ని అందించేందుకే హైదరాబాద్‌లో ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పరిరక్షణ, విపత్తుల నిర్వహణ కోసం హైడ్రాను ఏర్పాటు చేశారన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ నగరానికి లేక్ సిటీగా పెరుండేదని గొలుసుకట్టు చెరువులు, సాగు, తాగునీరందించేవి ఆ చెరువులను వరద నీటి కాల్వలు, నాలాలు ఆక్రమణలు లేకుండా ప్రభుత్వం హైడ్రా పేరుతో చర్యలు చేపడుతోందని, రెవెన్యూ, నీటిపారుదల శాఖలు, నేషనల్ రిమోటింగ్ సెన్సింగ్, స్టేట్‌రిమోట్ సెన్సింగ్, విభాగాలతో అధ్యయనం చేయించి చట్టబద్ధంగా నోటీసులు ఇచ్చిన తర్వాతే హైడ్రా కూల్చివేతలకు దిగుతోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు తమ ప్రభుత్వం నష్టం చేయదని, తెలిసీతెలియక ఇలాంటి వివాదాస్పద భూములు కొని ఇళ్లు కట్టుకుంటే ప్రభుత్వం వారికి డబుల్‌బెడ్రూమ్ ఇస్తుందని, కొందరు బీఆర్ఎస్ నాయకులు రాజకీయం కోసం పేదలను రెచ్చగొట్టి భయందోళనలు సృష్టించి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

వర్సిటీలో అక్రమాలపై పంజా

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక తనిఖీలు ● పూర్వ వీసీ తాటికొండ రమేశ్ అక్రమాలపై దృష్టి ● ఫేక్ ప్రాజెక్టులు, పీహెచ్‌డీ సీట్ల అమ్మకాలపై విచారణ

కేయూ క్యాంపస్, అక్టోబరు 1: గత వీసీ తాటికొండ రమేశ్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు ఎస్పీ బాలకోటి నేతృత్వంలో తనిఖీలు జరిపారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్సిటీని జల్లెడ పట్టారు. సుమారు 20 నుంచి 30 మంది అధికారులు కేయూక్యాంపస్‌లోని రిజిస్ట్రార్ చాంబర్‌లో అడ్డా వేశారు. విద్యార్థి సంఘాల నేతలు, వర్సిటీ అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారితోపాటు ఇతర ప్రజాసంఘాల నాయకులు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు విజిలెన్స్ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదుల కాపీలను అధికారులు ముందు పెట్టుకుని ఒక్కొక్కటి క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా 8 అంశాలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మాజీ వీసీ తాటికొండ రమేశ్ వర్సిటీ నిబంధనల అతిక్రమించి తనకు తానుగా సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతి, అప్పటి రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు ఆరుగురు ప్రొఫెసర్లకు సీడ్ మనీ పేరుతో ఫేక్ ప్రాజెక్టులు ఇచ్చిన ఉత్తర్వులపై దృష్టిసారించిన విజిలెన్స్ అధికారులు.. ఆయా రికార్డులను పరిశీలించారు. ప్రతీది ప్రత్యేకంగా నోట్ చేసుకుని వర్సిటీ నిబంధనలతో పాటు 'పీళ్లు తీసిన అర్డర్‌లో ఏముంది?' అనే అంశంపై చర్చించారు. అయితే నోటిఫికేషన్ లేకుండానే ఫేక్ ప్రాజెక్టులు మంజూరు చేసినట్లుగా విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు సమాచారం. మొత్తంగా ఆరుగురు ప్రొఫెసర్లకు సీడ్ మనీ పేరుతో ప్రాజెక్టులు ఇవ్వగా, అప్పటి రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు తన పేరుపై తాను అర్డర్‌ను తీసినట్లుగా గుర్తించారు.



ఇన్‌చార్జి రిజిస్ట్రార్ నరసింహచారి, ఇతర అధికారులతో సమావేశమైన అధికారులు

పీహెచ్‌డీ సీట్ల అమ్మకాలు?

కాకతీయ యూనివర్సిటీలో కేటగిరి-1, 2 సీట్ల విభజనలో సరైన మార్గదర్శకాలను అనుసరించకపోవడంతో వివాదం తలెత్తింది. ఇంజనీరింగ్, ఫార్మసీతోపాటు డిమాండ్ కలిగిన కోర్సుల్లో పీహెచ్‌డీ సీట్లను ఇన్‌సర్వీస్ అభ్యర్థులకు కేటాయించారు. ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగంలో కొందరు ప్రొఫెసర్లు మధ్యవర్తిగా వ్యవహరించి సీట్లకు వేలం వేసుకుని అమ్ముకున్నట్లుగా ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విద్యార్థిసంఘాలు నిరసన ఆందోళనలు చేపట్టడం వర్సిటీలో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసిన విషయం విదితమే. ఆయా అంశంపై విజిలెన్స్ అధికారులు కూపీలాగారు. పీహెచ్‌డీ అడ్మిషన్లలో నిబంధనలు ఎలా ఉన్నాయి.. వర్సిటీ అధికారులు ఎలా అడ్మిషన్లు చేపట్టారు.. అనే విషయంపై ఆరా తీశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఇన్‌స్పెక్టర్ రాకేశ్, అనిల్, హసన్, విజిలెన్స్ అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్, అసిస్టెంట్ జియాలజిస్టు హరిప్రసాద్, గౌతమ్ రెడ్డి, ఫారెస్టు ఆఫీసర్లు పాల్గొన్నారు. వర్సిటీ నుంచి ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి, ఏఆర్ డాక్టర్ కోలా శంకర్‌తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ అధికారులకు బిగుస్తున్న ఉచ్చు

కాకతీయ యూనివర్సిటీలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల వరుస దాడులు, సేకరించిన సమాచారాన్ని పోల్చుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్రమైన నివేదికను అందించనున్నారు. ఇప్పటికే వర్సిటీలోని భూములపై సమగ్ర నివేదికను రూపొందించే పనులను రెవెన్యూ, మునిసిపల్ అధికారులకు అప్పగించారు. వివిధ శాఖల అధికారుల బృందం ప్రత్యేక జాయింట్ కమిటీని ఏర్పాటు చేశారు. వర్సిటీ భూముల అక్రమణలు, వర్సిటీ ఉద్యోగుల భూముల్లో ఇళ్లు కట్టుకోవడాన్ని నిర్ధారించారు.

దేవీ శరన్నవరాత్రులకు సర్వం సిద్ధం

● ముస్తాబైన వరంగల్ భద్రకాళి ఆలయం ● 12న తెప్పోత్సవానికి సన్నాహాలు


వరంగల్ కల్చరల్, అక్టోబరు 1: దేవీశరన్న వరాత్రులకు సర్వం సిద్ధమైంది. వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుంద రంగా ముస్తాబు చేశారు. గురువారం నుంచి 13వతేదీ వరకు శరన్నవరాత్రులు జరగనుండ గా, ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి చేశామని ఆల య ఈవో శేషు భారతి, ప్రధానార్చకుడు భద్ర కాళి శేషు తెలిపారు. మంగళవారం ఆలయ అన్నప్రసాద ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో వారు మాట్లాడారు. గురువా రం నుంచి 13వ తేదీ వరకు దేవీ నవరాత్రులు జరుగుతాయని, 2న అమ్మవారికి పసుపుతో అభిషేకం, హరిద్రదర్శనం, 3న కలశ స్థాపన, 9న మూల నక్షత్రం సరస్వతీపూజ, 10న సద్దుల బతుకమ్మ సందర్భంగా భద్రకాళి దేవి జన్మదినోత్సవం మహారాత్రి అవనం జరుగుతుందని పేర్కొన్నారు. 11న మహానవమియాగ పూర్ణాహుతి, 12న విజయదశమి సందర్భంగా భద్రకాళి అమ్మవారి మహాదర్శనం, భద్రకాళి తటాకంపై హంసవాహనంలో తెప్పోత్సవం ఉంటుందన్నారు. 13న భద్రకాళి భద్రేశ్వరుల శాంతి కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతీ రోజు భద్రకాళి అమ్మవారికి నిత్య పూజలు, హోమాలు, విశేష పూజలు ఉంటాయని, భక్తులకు మధ్యాహ్నం, రాత్రి భద్రకాళి సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు పోలీసు శాఖ భద్రతా చర్యలు, శానిటేషన్, సిబ్బంది విధులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



మంత్రి కొండా సురేఖకు ప్రసాదం అందజేస్తున్న ఈవో, ప్రధానార్చకుడు

ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం..

నవరాత్రి ఉత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆలయ ఈవో శేషుభారతి, ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఆహ్వానించారు. మంగళవారం హనుమకొండలోని మంత్రి నివాసంలో కలిసిన వారు ఆహ్వా నపత్రికను అందజేశారు. ఈకార్యక్రమాల్లో అధికారులు కూచన హరినాథ్, శ్యాంసుందర్, అర్చకులు పాల్గొన్నారు.



పుట్టపై పడిన సూర్యకిరణాలు

నాగేంద్రుడిపై సూర్యకిరణాలు

గీసుగొండ, అక్టోబరు 1: ఊకల్‌లోని నాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలోని పుట్టపై మంగళవారం సూర్యకిరణాలు పడ్డాయి. ఉదయం స్వామివారికి అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు, శ్రీహర్షాచార్యులు అలంకరణ చేస్తుండగా గర్భగుడిలోని నాగేంద్రుడి పడగపై సూర్యకిరణాలు పడి పసిడికాంతులు విరజిమ్మాయి. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించిన భక్తులు తరించారు. ఈ విషయం చుట్టుపక్కల గ్రామాల్లో తెలియటంతో భక్తులు భారీగా తరలివచ్చి పుట్టలో పాలుపోసి పూజలు, చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో హైకోర్టు న్యాయవాది తీగల రాజేష్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మాచినపెల్లి బాబురావు, రాజేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఏకకాలంలో
రూ.2 లక్షల మాఫీ చేయాలి
● మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర, అక్టోబర్ 1 : రైతులందరికీ ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, మాఫీచేసే వరకు వారి తరఫున పోరాడ తామని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం పెద్దవంగరలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని రాజకీయ లబ్ధి పొంది, ఇప్పుడు షరతులు పెట్టి రైతులను మోసం చేస్తోందన్నారు. రైతులందరికీ ఏకకాలంలో రుణ మాఫీ చేయాలని కోరుతూ ఈనెల 4న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో చేపడుతున్న ధర్నాలో రైతుల పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వి.రామచంద్రయ్యశర్మ, శ్రీరాంసుధీర్, సంజయ్, జ్ఞానేశ్వరాచారి, భాస్కర్ రావు, వెంకట్రామయ్య పటేల్, శ్రీరాం రాము, సమ్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ పట్టణంలోని హైస్కూల్ బతుకమ్మలతో ఉపాధ్యాయునీలు, విద్యార్థులు



తొర్రూరులోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



మానుకోట పట్టణంలో గాదె రుక్మారెడ్డి హైస్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయినీలు, విద్యార్థినులు



మహబూబాబాద్ ఏకశిలా ఏంజిల్స్ హై స్కూల్‌లో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీలు,

విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు1 : జిల్లా వ్యాప్తంగా మంగళవారం పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. స్కూళ్లకు ఈనెల 2 నుంచి సెలవులు ప్రకటించడంతో పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్కచోట చేర్చి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ.. వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రిన్సిపాల్స్ హెచ్ఎంలు, కరస్పాండెంట్‌ల నేతృత్వంలో అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మలను పేర్చగా పర్వదినం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

మహబూబాబాద్ పట్టణంలోని గాదెరుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రీనా గోపీకృష్ణ, రజితమాధవ్, కమ్మగాని కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఏకశిలా ఏంజిల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి, ఇన్చార్జులు మయూరి, ఐవ్లీన్, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు. సీవీ రామన్ శ్లోకా కిడ్స్ ప్లే స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ పీవీ రమణ, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు. కంకరబోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో హెచ్ఎం మాలోతు కోటి, ఉపాధ్యాయులు వై.ఉమాదేవి, సోమయ్య, రమా, మాధవి, ప్రసాద్, శకుంతల, అనూస్ ఫాతిమా, వినీలా, ప్రియదర్శిని, తిరుమలయ్య, వుంకటేశ్వర్లు, సునిత, శ్రీనివాస్, నాగరాజు, నరేందర్, మల్లిఖార్జున్, ప్రసాద్, నిర్మల, తిరుమల, బిక్షపతి, విజయ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

● తొర్రూరు : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్‌లు అన్నారు. పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, అబ్బాస్, సిద్ధార్థ, వికాస్, ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, కె. నరేష్ రెడ్డి, జయ ప్రకాశ్, సోమేశ్వర్ రావు, రమేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● కేసముద్రం : కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం బతుకమ్మ పండుగను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కేసముద్రం స్టేషన్ హైస్కూల్లో హెచ్ఎం బి.రాజు, కల్వలలో హెచ్ఎం బండారు నరేందర్, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ నవీన్, ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం గుండు సురేందర్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ నిర్వహించగా కేసముద్రం విలేజి శ్రీవివేకవర్ధినిలో కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ బతుకమ్మతోపాటు దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావణవధ నిర్వహించారు.

● పెద్దవంగర : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో బుధారపు శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు మహిళలకు ప్రత్యేక పండుగ అన్నారు. పాఠశాలలో కోలాటాలు, నృత్యాలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, పాషా, అంజయ్య, యాకయ్య, విజయ్‌కుమార్, శ్రీధర్, ప్రభాకర్, వెంకన్న, పాల్గొన్నారు.

● మరిపెడ : మునిసిపల్ కేంద్రంలోని మరిపెడ హైస్కూల్, సీతారాంపురం హైస్కూల్, గ్లోబల్ కేరళ స్కూళ్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణలోని బతుకమ్మ పండుగకు ఉన్న విశిష్టతలను ఆయా స్కూల్ టీచర్లు విద్యార్థులకు అవగాహన కలిపించారు. మహిళ టీచర్లు విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆట పాటలతో హోరెత్తించారు. పాఠశాలల హెచ్ఎంలు, టీచర్లు, విద్యార్థులు ఉత్సాహంగా వేడుకలలో పాల్గొన్నారు.

మృత్యువును జయించి.. స్కూల్‌కు వచ్చిన విద్యార్థి
● ఎమ్మెల్సీ, కలెక్టర్, ఉపాధ్యాయుల చొరవతో నిలిచిన అశోక్ ప్రాణాలు

డోర్నకల్, అక్టోబరు 1 : తాను చదువుకుంటున్న పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ చూపిన చొరవతో ఓ విద్యార్థి మృత్యువును జయించి మంగళవారం స్కూల్‌కు వచ్చాడు. వివరాలు ఇలా ఉన్నాయి.

డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలోని పంపుబావితండాకు చెందిన ఆరేళ్ల బాలుడు రమావత్ అశోక్ డోర్నకల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి విద్యనభ్యసిస్తున్నాడు. అశోక్ తల్లి మానసిక వికలాంగురాలు కావడంతో తండ్రి గత కొన్నేళ్ల క్రితం వారిని విడిచిపెట్టి వెళ్లిపోయాడు. దీంతో అశోక్ బాగోగులను అమ్మమ్మ రమణ చూసుకుంటోంది. అమ్మమ్మ వద్దనే ఉంటూ ప్రభుత్వ పాఠ శాలలో విద్యనభ్యసిస్తున్నాడు. 20రోజుల క్రితం అశోక్‌కు జ్వరం రావడంతో అతని అమ్మమ్మ డోర్నకల్‌లోని ఆస్పత్రిలో చూపించింది. అయినప్పటికి జ్వరం తగ్గకపోవడంతో ఖమ్మం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి చికిత్సనందించారు. అక్కడ కూడా జ్వరం తగ్గకపోవడంతో వైద్యులు సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎంకు అశోక్‌కు తరలించారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉందని, రోజు రూ.2500 ఖరీదు చేసే ఇంజక్షన్‌లు వస్తేనే బాలుడు కోలుకుంటాడని వైద్యులు రమణకు చెప్పారు. కొద్దిరోజులు ఆమె వద్ద ఉన్న డబ్బులతో ఇంజక్షన్‌లను వేయించింది. ఆ తర్వాత ఆర్థికంగా ఇబ్బందులు ఎదురు కావడంతో పాఠశాల ఉపాధ్యాయులకు బాలుడి పరిస్థితి గురించి వివరించి బోరున విలపించింది. బాలుడు సైతం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ తాను ఎక్కువ రోజులు బతికే అవకాశంలేదని దుఃఖించడంతో ఉపాధ్యాయులు మనస్సు కలచివేసింది. దీంతో ఉపాధ్యాయులు ఎలాగైనా సాయం చేయాలని నిర్ణయించుకుని కొంతడబ్బును జమచేసి బాలుడు అమ్మమ్మ రమణకు పంపించారు. ఆపై ఉపాధ్యాయులు జడ్పీహైస్కూల్ హెచ్ఎం బండి నరసింహారావు దృష్టికి తీసుకువెళ్లారు.



పాఠశాలకు వచ్చిన విద్యార్థి అశోక్ వద్ద ఆనందం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

వెంటనే ఆయన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌లకు బాలుడి ఆరోగ్య పరిస్థితి గూర్చి వివరించారు. ఇందుకు స్పందించిన వారు వరంగల్ ఎంజీఎం సూపరిండెంట్‌కు ఫోన్ చేసి బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అప్పటి దాక జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న అశోక్‌ను వెంటనే ఐసీయూలోకి మార్చి మెరుగైన వైద్యం అందించారు. క్రమక్రమంగా బాలుడి ఆరోగ్యం మెరుగుపడింది. దీంతో మంగళవారం విద్యార్థి అశోక్ పాఠశాలకు తిరిగి రావడంతో ఉపాధ్యాయులు, తోటి స్నేహితులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

అశోక్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు సహకరించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, హైస్కూల్ హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులకు అశోక్‌తో పాటు అమ్మమ్మ రమణ కృతజ్ఞతలు తెలిపారు. వారి చొరవతోనే తన మనవడు తనకు దక్కడాని ఆనందబాష్పాలు రాల్చారు.

గుండెపోటుతో టీపీసీసీ అధికార ప్రతినిధి
చుక్కల ఉదయ్‌చందర్ హఠాన్మరణం
● కంటతడి పెట్టిన రాష్ట్రప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి
● నివాళులర్పించిన ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 1 : జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్ (62) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. సోమవారం రాత్రి ఉదయ్‌చందర్‌కు గుండెపోటు రావడంతోకుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం మహబూబాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబసభ్యులు ఉదయ్‌చందర్ మృతదేహాన్ని ఆస్పత్రి నుంచి పట్టణంలోని స్వగృహానికి తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్రప్రభుత్వ, సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి ఉదయచందర్ మృతదేహంపై పుష్పగుచ్ఛాలుంచి నివాళ్లర్పించి కంటతడి పెట్టారు. స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్-ఉమదంపతులు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మునిసిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ వెంకన్న, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మాజీఎమ్మెల్యే బండి పుల్లయ్య, వివిధ పార్టీల, సంఘాల నాయకులు డోలి సత్యనారాయణ, ఘనపురపు అంజయ్య, చౌడవరపు మోహన్‌రావు, సాదుల శ్రీనివాస్, ఆకుల రాజు, బి.విజయసారథి, అజయ్‌సారథి, మండల వెంకన్న, హెచ్.లింగన్న, కాట భాస్కర్, పిల్లి సుధాకర్, రిటైర్డ్ సీఐ అంబటి రవీందర్, గుగులోతు కిషన్‌నాయక్, అంబటి మహేందర్‌రెడ్డి, చల్లా లింగారెడ్డి, గంటా సంజీవరెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మల్లిరెడ్డి సుధా అర్జున్‌రెడ్డి, కొండపల్లి రాంచందర్‌రావు, ఎడ్ల రమేష్, వేణు, చిట్యాల జనార్థన్, సూర్నపు సోమ య్య, షైన శ్రీనివాస్, డోలి లింగుబాబు, గంగుల శ్రీను, కదిరే సురేందర్, అల్లం నాగేశ్వర్‌రావు, బోడ రవినాయక్, దిడుగు సుబ్బారావు, తోట లక్ష్మీనారాయణ, తదితరులు ఉదయ్‌చందర్ మృతదేహంపై పుష్పగుచ్ఛాలుంచి నివాళ్లర్పించారు. కాగా, ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు శ్రీరాంభద్రయ్య బానోత్ శంకర్‌నాయక్ వేర్వేరు ప్రకటనల్లో ఉదయ్‌చందర్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. సాయంత్రం అశ్రునయనాల నడుమ ఉదయ్‌చందర్ అంత్యక్రియలను నిర్వహించారు.



మానుకోటలో చుక్కల ఉదయ్‌చందర్ మృతదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ, సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, (ఇన్‌సెట్లో) చుక్కల ఉదయ్‌చందర్ (ఫైల్)

ఉదయ్‌చందర్ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది
● ట్విటర్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ మృతి తీవ్రదిగ్భ్రాంతిని కలిగించిందని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్ ట్విటర్‌లో పోస్టు చేశారు. ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆయిల్‌పామ్ తోటలను కాపాడుకోవాలి
ఉద్యాన శాఖ అధికారి మరియన్న

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 1 : నల్లకొమ్ము పురుగు నుంచి ఆయిల్‌పామ్ తోటలను కాపాడుకోవాలని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మరియన్న అన్నారు. మంగళవారం జిల్లాలోని తొర్రూరు, దంతాలపల్లి, నర్సింహుల పేట, నెల్లికుదురు, మానుకోట పట్టణాల్లోని ఆయిల్‌పామ్ తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియన్న మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో నల్లకొమ్ము పురుగు వ్యాప్తి చెందు తుందని చెప్పారు. ఆ పురుగు నుంచి ఎప్పటికప్పుడు మొక్కలను కాపడుకోవాలని, 20 గ్రాముల ఫ్లోరైడ్, పుల్కలను మువ్వలో పెట్టాలని, లింగాకర్షణ బుట్టలను ఆయిల్‌పామ్ తోటల్లో అక్కడక్కడ పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి శాంతి ప్రియదర్శిని, పర్యవేక్షణాధికారి రాచకొండ శ్రీనివాసరావు, ఆయిల్‌ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు
దూరంగా ఉండాలి
● రూరల్ సీఐ సర్వయ్య

కేసముద్రం, అక్టోబరు 1 : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్, జాతీయ మానవ హక్కుల న్యాయసేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సీఐ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధు, మాచర్ల శ్రీనివాస్, వాణి, మడిపెద్ది సంధ్య, పానుగంటి విష్ణువర్ధన్, కొనకటి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ జీవనశైలి మార్చుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మారుతున్న కాలానికనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయోవృద్ధులు) తమ జీవనశైలిని మార్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వయోవృద్ధులను గౌరవించాలని చెప్పారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వయో వృద్ధులను గుర్తించి సన్మానించారు. అనంతరం వయో వృద్ధులను గౌరవిస్తామని ప్రతిజ్ఞ చేశారు. వయో వృద్ధులకు ఏమైన సమస్యలు ఉత్పన్నమయితే వారి సంక్షేమం కోసం హెల్ప్ డెస్క్ నెంబర్ 14567కు కాల్ చేయాలని సూచించారు. అధికారులు వరలక్ష్మి, నర్మద, శాంతికుమారి, శిరీష, కమల, విజయలక్ష్మి, ఎల్లమ్మ, లక్ష్మి, చంద్రశేఖర్, సారంగం తదితరులు పాల్గొన్నారు.


కార్యాలయాల ఏర్పాటులో నిర్లక్ష్యం
● మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కేసముద్రం, అక్టోబరు 1 : ఇనుగుర్తి మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ మినహా ఇతరశాఖల కార్యాలయాలను కేటాయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆరోపించారు. ఇనుగుర్తిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీ్‌స్టేషన్, మండల పరిషత్ కార్యాలయాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాధ్‌రెడ్డి, నీలం దుర్గేష్, జాటోత్ హరీష్‌నాయక్, సొసైటీ చైర్మన్ దీకొండ వెంకన్న, మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, బేతమల్ల చంద్రయ్య, బానోత్ రామన్న, మంగ్యానాయక్ పాల్గొన్నారు.

వైద్యులు కలిసికట్టుగా పనిచేయాలి
● డీఎంఅండ్‌హెచ్‌వో గుండాల మురళీధర్

నెహ్రూసెంటర్, అక్టోబరు 1 : వరద ప్రభావిత ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులను అదుపు చేయడానికి జిల్లాలోని వైద్య, ఆరోగ్య సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలని డీఎంఅండ్‌హెచ్‌వో మురళీధర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ప్రతినెల క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించి జాతీయా ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించాలన్నారు. మాతాశిశు సంరక్షణ కార్యక్రమ అమలులో గర్భిణీల నమోదును వందశాతం పూర్తి చేయాలని, గర్భిణీలకు రక్తహీనత ఉన్నట్లు గుర్తించి వారికి సంబంధిత మాత్రలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సారంగం, సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రావణ్‌కుమార్, ప్రసాద్, కెవి.రాజు, గీత, రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు

అంతర్జాతీయ సదస్సుకు శ్రీకాంత్‌గౌడ్ ఎంపిక



నెల్లికుదురు, అక్టోబర్ 1 :ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామానికి చెందిన డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ అంతర్జాతీయ సదస్సు, ఇంటర్‌నేషనల్ ఎక్సలెంట్ అవార్డుకు ఎంపికయ్యాడు. థాయ్‌లాండ్‌లో ఈనెల 5న యూనైటెడ్ హెరిటేజ్,ఆర్ట్ అండ్ కల్చర్ మలేషియన్ సంస్థ నిర్వహిస్తున్న సదస్సులో పాల్గొనన్నుట్లు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. తన ఎంపికకు కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

భూసారంపై అవగాహన కలిగి ఉండాలి
● ఏడీఏ శ్రీనివాస్

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 1 : ప్రతీ ఒక్కరు భూసారంపై అవగామన కలిగి ఉండాలని మహబూ బాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు (ఏడీఏ) శ్రీనివాస్ అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నేల ఆరోగ్యం, భూసారం పరీక్షల ఆవశ్యకతపై మంగళవారం మహబూబాబాద్ కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భూసారానికి అనుగుణంగా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని చెప్పారు. పంటలకు ఏ సమయంలో ఏ మందులు , ఎరువులుఏ మోతాదులో వాడాలో భూసార పరీక్షల ద్వారా తెలుస్తుందని, తద్వారా రైతులకు పెట్టిఖర్చులు తగ్గుతాయన్నారు. ఈ సమావేశంలో మల్యాల కేవీకే శాస్త్రవేత్త క్రాంతికుమార్, మండల ఏవో తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ ముఖేష్‌కుమార్ పాల్గొన్నారు.

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కేసులు
● తొర్రూరు మండల వ్యవసాయాధికారి శ్రీదేవి

తొర్రూరు, అక్టోబరు 1 : ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను బిల్లులు ఇవ్వకుండా విక్రయాలు చేపడితే వారిపై చర్యలుంటాయని మండల వ్యవసాయాధికారి శ్రీదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు బిల్లులు ఇవ్వకుండా విక్రయాలు చేపడుతున్నారని ఆ వ్యాపారులపై చర్యలుంటాయన్నారు. యూరియాను అధిక ధరలకు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని వారిపై చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు నూకల నరేష్‌రెడ్డికి పరామర్శ



నరేశ్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న కేటీఆర్, హరీశ్‌రావు

మరిపెడ, అక్టోబర్ 1 : జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఓ ప్రవేటు ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. మంగళవారం కేటీఆర్, హరీశ్‌రావు ఆ ఆస్పత్రికి వెళ్లి నరేశ్‌రెడ్డి ఆరోగ్యంపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అక్కడి డాక్టర్లతో మాట్లాడారు. వీరి వెంట ఎమ్మెల్సీ సత్యవతి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జడ్పీ మాజీ చైర్మన్ బిందు, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరంగారెడ్డి, బీఆర్ఎస్ నేత మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా నరేశ్‌రెడ్డి ఆరోగ్యంమెరుగు పడి క్షేమంగా ఇంటికి రావాలని మరిపెడ రాములోరి గుడిలో అభిమానులు గుండ్లా రంగారెడ్డి, వుల్లి శ్రీనివాస్, వెంపటి నాగభూషణం, వెంకటేశ్వర్లు, గూడూరు నాగేశ్వర్ తదితరులు పూజలు నిర్వహించారు.

పాఠశాలకు ఫర్నీచర్ అందచేత

మరిపెడ రూరల్, అక్టోబరు 1 : వీరారం హైస్కూల్‌కు రూ. ఒక లక్ష విలువైన ఫర్నీచర్‌ను అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ డాక్టర్‌నరేందర్‌రెడ్డి విరాళంగా అందజేసినట్లు హెచ్ఎం లక్ష్మీ నిర్మల తెలిపారు. మంగళవారం ఆ పాఠశాలలో ఆమె మాట్లాడారు. పాఠశాల తరగతి గదులకు అవసరమైన టేబుళ్లు, కుర్చీలు, ఆఫీస్‌కు బల్లాలు అందించారన్నారు. గతంలో నరేందర్‌రెడ్డి పాఠశాలకు ఎకరం తొమ్మిది గుంటల భూమి దానం చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు మధు, రెడ్డి, జానకి, రవి, వెంకట్, అనిల్ పాల్గొన్నారు.

రేపు ఎంపీ బలరాంనాయక్‌కు సన్మానం

గార్ల అక్టోబరు 1 : తిర్లాపురం కొత్తతండాలో గ్యార్‌బాయ్ మంత్రే గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 3న ఎంపీ పోరిక బలరాంనాయక్‌కు సన్మానం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణాగౌడ్ తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ మాజీ సభ్యుడు రాఘూరి వెంకట్రామయ్య, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్‌నాయక్, పూర్ణీనాయక్, గుండా వెంకట్ రెడ్డి, షంషాద్ బేగం పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై సమరశీల పోరాటాం

కురవి, అక్టోబరు 1 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు పిలుపునిచ్చారు. కురవిలో మంగళవారం జరిగిన గ్రామ మహాసభలో సీపీఎం సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య పార్టీ పతకాన్ని ఎగురవేశారు. గంధసిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాజు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నల్లపు సుధాకర్, కట్ల కృష్ణయ్య, మాలోతు కిషన్ నాయక్, జ్యోతిబసు పాల్గొన్నారు. కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణ, లింగ్యా తండ కార్యదర్శిగా హరిలను ఎన్నుకున్నారు.

'మిర్చిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి'

గార్ల అక్టోబరు 1 : అధిక వర్షాలకు దెబ్బతిన్న మిర్చి పంటలకు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏవో కావటి రామారావు సూచించారు. మంగళవారం మద్రిగూడెంలో మల్యాల వ్యవసాయ క్షేత్రం శాస్త్రవేత్తలతో కలిసి మిర్చి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల ప్రభావంతో మిర్చిపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని మిర్చిలో ముడత, నల్లి రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందని, తీటిని ఫిప్రోనిల్ 2మిల్లీలీటర్ల నీటికి 19.19.19 ఒకలీటర్ నీటిలో కలిపి మొక్క పూర్తిగా తడిసే విధంగా పిచికారి చేయాన్నారు. వ్యవసాయ శాఖాధికారుల సూచనల మేరకు మందులు పిచికారి చేయాలన్నారు.

గూడూరు-నెక్కొండ రహదారిపై
మహిళల రాస్తారోకో



గూడూరు-నెక్కొండ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న మహిళలు

గూడూరు, అక్టోబరు 1 : మండల కేంద్రంలో మహిళలు బొడ్డెమ్మను నిమజ్జనం చేయడానికి మంగళవారం రాత్రి డీజేతో కోలాటాలు ఆడుకుంటూ పాకాలవాగుకు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. డీజేలను నిమజ్జన ఊరేగింపు నుంచిపంపించడంతో మహిళలు రోడ్డుపై బైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. దీంతో సుమారు గంటన్నర పాటు ఉద్రిక్తవాతావరణం నెలకొంది. ఈ విషయంపై ఎస్సై గిరిధర్‌రెడ్డిని వివరణ కోరగా.. డీజేల వాహనాలకు అనుమతి తీసుకోలేదని, రాత్రి 10 గంటల తర్వాత కూడా డీజేలు కొనసాగించడంతో ఆయా వాహనాలను పంపించామని తెలిపారు.

ఇఫ్టూ విలీన సభను జయప్రదం చేయండి

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 1 : హైదరాబాద్‌లో ఈ నెల 20న జరిగే భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్టూ) విలీన సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇఫ్టూ విలీన సభ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యాకయ్య, రాజు, రామదాసు, పైండ్ల యాకయ్య పవన్, శివ, నరేష్, కల్యాణ్, అశోక్, సతీష్, నగేష్ పాల్గొన్నారు.